

## రంగస్థలం నటుడు మూవీ, టీవీ ఆర్టిస్ట్ దూడిపాల వీరభద్రం మృతి

3వ పేజీలో..

కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
శనివారం 30, మార్చి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఖమ్మంలో కమల వికాసం తథ్యం

### తాండ్ర వినోద్ రావుదే విజయం

- విలేకరుల సమావేశంలో బిజెపి నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కేంద్రంలో మళ్లీ బిజెపిని అధికారమని, మరోసారి మోడీ రావడం ఖాయమని తమిళ నాడు కర్ణాటక సహా ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద రావు అన్నారు. శుక్రవారం ఖమ్మంలో బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మేము ఎంతమంచి చేయాల న్న ప్రజల వరకు తీసుకుని వెళ్ళాలి అంటే మీడియా సహకారం కావాలన్నారు. నిన్నటి నుండి ప్రచారం ప్రారంభించాం, ఎక్కడికి వెళ్ళినా ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందని, ఈ మిగతా 2లో..





## రూ.2లక్షల రుణమాఫీ.. విధివిధానాలు రూపొందిస్తున్నాం: మంత్రి తుమ్మల



**హైదరాబాద్ బ్యూరో కెరటం న్యూస్:** రాష్ట్రంలో వ్యవసాయ పురోగతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత చర్యలతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారినప్పటికీ రైతుల శ్రేయస్సుకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని మిగతా 2లో..

## లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు పూర్తి చెయ్యండి: కలెక్టర్



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

రానున్న లోకసభ ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మిగతా 2లో..



## ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ అయ్యర్‌కు భద్రాచలంలో ఘన స్వాగతం

5వ పేజీలో..



## జిల్లాలో గుడ్ ఫ్రైడే వేడుకలు

4వ పేజీలో..

# ఖమ్మంలో కమల వికాసం తథ్యం



(మొదటిపేజీ తరువాయి..)

ఎన్నికల్లో బీజేపీ కి సుమారు 420 పై గా సీట్లు గెలుపొందుతున్నాం, అందులో ఖమ్మం సీటు కూడా ఉంటుందన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయి, ఎక్కడికి వెళ్ళినా నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నారని, రేపు ఎల్లుండి పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయన్నారు. నరేంద్ర మోడీనీ మూడవసారి గెలిపించేందుకు వారి వంతు ప్రచారం చేసేందుకు ప్రజలు ముందుకు వస్తున్నారని, ఈ నంబర్ 9505439505 కు మేసేజ్ చేస్తే వారిని నరేంద్ర మోడీ సైన్యంలో కలుపుకుంటామన్నారు. పొంగులేటి సుధాకర్ రెడ్డి ఎక్కువగా ప్రయాణం చేసే రాజకీయ నాయకులు ఖమ్మం బీజేపీ అభ్యర్థిగా వినోద్ రావుకు రాష్ట్ర, కేంద్ర నాయకులు ఆశీర్వాదంతో సీటు పొందిన ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఒక సైలెంట్ వేవ్ ఖమ్మం పార్లమెంట్ పరిధిలో బీజేపీ నడుస్తుంది. తక్కువ మాట్లాడి ఎక్కువ పని చేసే వ్యక్తి వినోద్ రావు దేశ హితంగా, సమాజ హితంగా పని చేసే వ్యక్తి వినోద్ రావు దేశం, ధర్మం కోసం పని చేసే పార్టీ బీజేపీ పార్టీ విదేశాల్లో కూడా భారత దేశ కీతిని ప్రభలేలా చేసిన గొప్ప వ్యక్తి నరేంద్ర మోడీ. యావత్ భారత దేశంలోనీ ప్రతి ఇంటికి చేరిన వ్యక్తి నరేంద్ర మోడీ అన్నారు. అచ్చంగా బీజేపీ పార్టీ 370 సీట్లలో, ఎన్డీఏ తో కలిపి 400 పైగా స్థానాలతో మూడవసారి అధికారంలోకి బీజేపీ రావడం ఖాయం విపక్ష పార్టీలు ఇండి కూటమి వారు స్కాం లు చేస్తూ జైల్ లకు వెళ్తున్నారు. రైతులకు, మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ఏకైక నాయకత్వం బీజేపీ నాయకత్వం తమిళనాడు లో 3 ఏళ్ల క్రితం గో బాక్ మోడీ అన్నవాల్లు ఇప్పుడు వాంగ (రండి) మోడీ అని స్వాగతం పలుకుతున్నారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే రాజ్యసభ వేదికగా బీజేపి కి 400 సీట్లు వస్తాయని చెప్పారు. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ స్టార్ క్యాంపెనేయిర్‌గా పని చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటిలు ఎప్పుడు అమలు చేయా లి, అదే మోడీ గ్యారెంటీలు అయితే నిజమైన గ్యరెంటిలు. అధికారంలో ఉన్నా, లేకపోయినా తెలంగాణకు 7 లక్షల కోట్ల నిధులు మంజూరు చేశాం. 5వ ఎకానమీగా ఉన్న భారత దేశం 3వ ఎకానమీగా ఎదగాలంటే బీజేపీ మూడవసారి అధికారంలోకి రావాలి. నరేంద్ర మోడీకి బహుమతిగా ఖమ్మం సీటు కూడా గెలిపించి ఇవ్వాలి. సేవ చేస్తున్న, చేయాలి అనుకునే వ్యక్తి తాంద్ర వినోద్ రావు ఆయనను గెలిపించి మరింత సేవ చేసేందుకు సహకరించండి వినోద్ రావును గెలిపించి ఖమ్మం అభివృద్ధికి కృషి చేయండి బీఆర్ఎస్ కు ఓట్ వేసిన వృథానే, కాంగ్రెస్ కు ఓట్ వేసినా వృధానే బీజేపీకి ఓట్ వేసి ధర్మాన్ని గెలిపించండి. టీడీపీ, జనసెన పార్టీలు ఎన్డీఏ లో చేరి ఆంధ్రాలో కలిసి పని చేస్తున్నారు, తెలంగాణలో కూడా కలిసి పని చేసి బీజేపీనీ గెలిపిద్దాం అందరం కలిసి పని చేసి బీజేపీ ఎంపీ అభ్యర్థినీ గెలిపిద్దాం అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గల్ల సత్యనారాయణ, రంగా కిరణ్, దొంగల సత్యనారాయణ, దుద్దుకూరి, వెంకటేశ్వర్లు, నున్న రవి, చావా కిరణ్, రీజన్ ఏలూరు నాగేశ్వరరావు, విజయరాజు ,సుదర్శన్ గౌడ్, శ్యామ్ రాథోడ్, నున్న రవి, దార్ల శంకర్, అల్లిక అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిన్ని కృష్ణారావు పుట్టిన రోజు వేడుకలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు పుట్టినరోజు సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ నందు కేక్ కటింగ్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం, ఉపాధ్యక్షులు సోమ నరసింహ రావు (జీ వై నరేష్), సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణయ్య, సెంట్రల్ ఈసీ సభ్యులు కైలాసపు వేణుగోపాలరావు, పాయల నాగేశ్వరరావు, నేరెళ్ల శేషగిరిరావు, విడాల శ్రీనివాసరావు మరియు అన్ని శాఖల అధ్యక్ష కార్యదర్శులు జనరల్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రూ.2లక్షల రుణమాఫీ.. విధివిధానాలు రూపొందిస్తున్నాం: మంత్రి తుమ్మల

(మొదటిపేజీ తరువాయి..)

చెప్పారు. రూ.2లక్షల రుణమాఫీకి సంబంధించి విధివిధానాలు రూపొందిస్తున్నామన్నారు. 2023-24 యాసంగికి సంబంధించి శుక్రవారం నాటికి 64,75,819 మంది రైతులకు రైతుబంధు నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు 92.68శాతం రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమయ్యాయని చెప్పారు.

**3 నెలల కంటే తక్కువ రోజుల్లో జమ చేయలేదు**

"గత ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క ఏడాది రైతుబంధు నిధులు 3 నెలల కంటే తక్కువ రోజుల్లో జమ చేయలేదు. 2018-19 వానాకాలంలో 4 నెలల 5 రోజులు, యాసంగిలో 5 నెలల 11 రోజులు ఎ 2019-20 వానాకాలంలో 4 నెలల 10 రోజులు, యాసంగిలో 1 నెల 19 రోజులు ఎ 2020-21 వానాకాలంలో 5 నెలల 16 రోజులు, యాసంగిలో 2 నెలల 24 రోజులు ఎ 2022-23 వానాకాలంలో 2 నెలల 8 రోజులు, యాసంగిలో 4 నెలల 28 రోజులు ఎ 2023 -24 వానాకాలంలో 3 నెలల 20 రోజులు పట్టింది.

**సగం మంది రైతులకే రుణమాఫీ**

అధికారంలో ఉన్నపుడు ఏనాడూ పంట పొలాలు సందర్శించని భారాస నాయకులు ఇప్పుడు రైతులపై ప్రేమ కురిపిస్తూ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు ఔటర్ రింగ్ రోడ్‌ను కుదవ పెట్టి కేవలం సగం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులకు అన్యాయం జరిగిందని పెడబొబ్బలు పెడుతూ మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. ప్రస్తుతం నెలకొన్న దుర్భిక్ష పరిస్థితులను కూడా రాజకీయం చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నా. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేయడానికి ఆర్‌బీఐ, బ్యాంకులతో కలిసి విధి విధానాల రూపకల్పన చేస్తున్నాం"అని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

## లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు పూర్తి చెయ్యండి: కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి..)



మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలను పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి సందర్శించి, రాబోయే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్, స్ట్రాంగ్ రూంలు, రిషిప్షన్ కేంద్ర ఏర్పాట్లపై క్షేత్ర పరిశీలనలు చేశారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 సెగ్మెంట్ల వారిగా స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ రూం ల ఏర్పాట్లకు అధికారులకు సూచనలు చేశారు. క్రొత్తగా నియమిస్తున్న రెండో అంతస్తులో స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ రూంలు అనువుగా చూసుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూంలకు కిటికీలు ఉండకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. భద్రతా, పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు, ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎండాకాలం దృష్ట్యా విద్యుత్ ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వాడిన ఫెన్సింగ్ ను తిరిగి ఉపయోగించాలన్నారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లు, పోస్టల్ బ్యాలెట్ లకు గదులు సిద్ధం చేయాలన్నారు. 25 అగ్నిమాపక పరికరాలు ఇప్పటికి ఇక్కడే ఉన్నట్లు, అదనంగా కావాల్సిన వాటిఏర్పాటు, స్ట్రాంగ్ రూమ్ లకు అలారం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపిడివోలను తమ తమ మండల పరిధిలో ఎన్నికల సంబంధ అన్ని ఏర్పాట్లపై బాధ్యత పెట్టాలన్నారు. కేంద్రీకృత రిషిప్షన్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించారు. ప్రవేశం, నిష్క్రమణ మార్గాలను పరిశీలించారు. పెద్ద సమూహాన్ని హ్యాండిల్ చేసే టాస్క్ జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ఇవిఎంల రవాణా పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రిషిప్షన్ కేంద్రం లో రెయిన్ ప్రూఫ్ టెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఒకే భవనంలో 7 సెగ్మెంట్లకు సంబంధించి కౌంటింగ్ జరగనున్నందున, ఏ సెగ్మెంట్‌కు సంబంధించిన ఇవిఎంలు ఆ సెగ్మెంట్‌కు వెళ్లేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇవిఎం తరలింపు సిబ్బందికి సెగ్మెంట్‌ల వారిగా కలర్ కోడ్‌తో టీ షర్టులు ఇవ్వాలని, సెగ్మెంట్ల పేరు వాటిపై ప్రింట్ చేయించాలని అన్నారు. సెగ్మెంట్లకు సంబంధించి, నామ సూచికలు, బ్యానర్లు, స్టిక్కర్లు, రూట్ మ్యాప్ లు తదితర అన్నిటిపై ఆయా సెగ్మెంట్ కి కేటాయించిన రంగునే వాడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏ సెగ్మెంట్ కి వెళ్లే వారిని ఆ సెగ్మెంట్ కి వెళ్లేలా ప్రవేశం దగ్గర బాధ్యత గల అధికారిని ఉంచి, మార్గదర్శనం చేసేలా చూడాలన్నారు. శిక్షణా కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. శిక్షణ కు సంబంధించి పిపిటి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణ ఐపీఎస్ పి. మౌనిక, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు పాల్గొన్నారు.

# భగవద్విషయ సమాపన మహోత్సవం

**మధిర, కెరటం న్యూస్ :**విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ నందు భగవద్విషయ సమాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. విశ్వవిఖ్యాతయతిసార్వభౌములు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి మంగళాశాస నాలతో, ప్రేమైకమూర్తి, శిష్యసులభులు శ్రీశ్రీశ్రీ అష్టాక్షరీ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ అష్టాక్షరీ జీయర్ స్వామి వారు మాట్లాడుతూ చారిత్రాత్మ కమైన విజయవాడ పట్టణంలో ఎన్నడూ జరగని ఆధ్యాత్మికమైన కార్యక్రమం జరిగిందని వెల్లడించారు. భగవంతుని గురించి చెప్పడానికి నియమం లేదని, ఎవరైనా చెప్పవచ్చు, ఎవరైనా వినవచ్చు అని అన్నారు. ఆచరించే వారు శాస్త్రబద్ధమైన ఆచరణ విధానాన్ని అనుసరించాలని అన్నారు. "భగవద్విషయం" అనేది విశిష్టాద్వైత సిద్ధాంత సంప్రదాయంలో ఉద్గ్రంధమని, 1102 పాశురాలతో వుండే గ్రంథమని వివరించారు. అనంతరం శ్రీమాన్ ఈయుణ్ణి శింగరాచార్య స్వామి, శ్రీమాన్ శ్రీభాష్యం శ్రీనివాసాచార్య స్వామి, శ్రీమాన్ గుదిమెళ్ళ మురళీకృష్ణమాచార్యులు, శ్రీమాన్ వాధూల సముద్రాల శఠకోపాచార్య స్వామి,. శ్రీమాన్ శ్రీభాష్యం జగన్నాధాచార్యులు,. శ్రీమాన్ మరుధూరి నరసింహాచార్యులు, శ్రీమాన్ చించాపట్టణ గోమఠం మోహనాచార్యులు భాగవతులను ఉద్దేసించి అనుగ్రహభాషణం చేసారు. అనంతరం నిర్వాహకురాలు, రామానుజదాసి పసుమర్తి పద్మజకుమారి మాట్లాడుతూ విజయవాడలో కనీవినీ జరుగని రీతిలో "యతిరాజ నాథవల్లి గోష్ఠి" వారి "భగవద్విషయ సమాపన మహోరీత్సవం" జరిగిందని వెల్లడించారు. సంస్కృతంలో వున్న వేదాలను స్వామి నమ్మాళ్వార్లు తమిళంలో అనుగ్రహించారని చెప్పారు. అందులో సామవేదానికి సమానమైనది తిరువాయ్మొ దివ్య ప్రబంధం అని, ఆ ప్రబంధాన్ని మూడు సంవత్సరాలుగా యతిరాజనాథపల్లి గోష్ఠి తరపున ఆన్ లైన్ విధానంలో నేర్చుకోవడం జరిగిందని తెలిపారు. పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్స్ అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అష్టాక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామివారు, పసుమర్తి నందకిషోర్, చుండూరు సూర్యప్రకాశరావు తదితరులు మాత్రమే కాక యావత్ భారతదేశం నుండి, విదేశాల నుండి కూడా వెయ్యిమంది భాగవతులు పాల్గొన్నారు వీరీ మన మధిర భాగవతులు కురువెళ్ల లక్ష్మి, రాధా, అనిత, విజయ, ఇరుకుళ్ల శ్రీదేవి,ఝాన్సీ,కోనా జ్యోత్స్న, మిరియాల పద్మజ రామానుజ దాసి పాల్గొన్నారు.





# రంగస్థలం నటుడు మూవీ, టీవీ ఆర్టిస్ట్ దూడిపాల వీరభద్రం మృతి

- **తన మృతదేహాన్ని ఖమ్మం మమతా మెడికల్ కాలేజీకి డొనేట్ చేసిన వీరభద్రం**
- **వీరభద్రం మృతి టి.ఎం.టి.డి ఏ.యు యూనియన్‌కి తీరని లోటు**
- **వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాథోడ్**

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** రంగస్థలం నటుడు, ఎన్నో సినిమాలలో మరెన్నో టీవీ సీరియల్ లో అద్భుతంగా నటించినటువంటి వ్యక్తి దూడిపాల వీరభద్రం మృతి తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ కు తీరనిలోటని ఆ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాథోడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర ప్రాంతానికి చెందిన వ్యక్తి కొన్ని వందల స్టేజీలపై అద్భుతమైన నాటకాలను ప్రదర్శిస్తూ అదే క్రమంలో ఆర్టీసీలో ఉద్యోగగా విధులు నిర్వహిస్తూ కళారంగంపై మక్కువతో సినీ ఇండస్ట్రీలో ఆర్టిస్ట్ గా ఎదగాలని తపనతో వీరభద్రం హైదరాబాదు తరలి వచ్చారని మరి అక్కడ ఎన్నో సినిమాలలో మరెన్నో టీవీ సీరియల్ లో నటిస్తూ ఎంతోమందికి వేషాలు ఇప్పించుకుంటూ సహాయ సహకారాలు అందించేవాడని, అదే కాక తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ఫౌండర్ నెంబర్ గా ఉంటూ యూనియన్ అభివృద్ధికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు. అదేవిధంగా మా అసోసియేషన్ లో కూడా నెంబర్ షిప్ కలిగినటువంటి వ్యక్తి వీరభద్రమని మరి ఏ క్యారెక్టర్ నైనా అలవోకగా నటిస్తూ సినీ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు కు వచ్చే సమయంలో అనారోగ్యానికి గురై మృతి చెందడం చాలా బాధాకరమని , మరో గొప్ప విషయం మరో గొప్ప విషయం చెప్పాలంటే వీరభద్రం సమాజంలో ఎన్నో సేవలు చేసుకుంటూ గత ఐదు సంవత్సరాల క్రితం తన మరణ అనంతరం తన దేహాన్ని మమత మెలికల్ కాలేజీకి డొనేట్ చేయటం నిజంగా ఆయన వ్యక్తిత్వం ఏమిటో నిరూపించారని రాథోడ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ లో 1300 మంది సభ్యులు ఉన్నారని మరి ప్రతి ఒక్కరికి పరిచయం ఉన్న వ్యక్తి వీరభద్రమని అలాంటి వ్యక్తికి ఇలా కానరాని లోకాలకు వెళ్లిపోవడంతో యూనియన్ పెద్దలు ఆర్టిస్టులు వారి సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలియజేశారని అన్నారు. వీరభద్రం కి ఫోన్ ద్వారా నివాళులు అర్పించిన వారిలో తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్, యూనియన్ ఆల్ కమిటీ చైర్మన్ నందూరి రాము, యూనియన్ ప్రెసిడెంట్ రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ పద్మరేఖ, జనరల్ సెక్రటరీ నూకరాజు, కోశాధికారి ఎస్సారెస్ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ లు రామ్మోహన్, రజిని శ్రీకళ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కేపీ రెడ్డి , పి ఆర్ ఓ గోంగూర శ్రీనివాసరావు మరియు ఎగ్జిక్యూటివ్ నెంబర్స్, యూనియన్ లో ఉన్న సీనియర్ ఆర్టిస్టులు సభ్యులు వందల సంఖ్యలో వీరభద్రం మృతికి వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# పలు శుభకార్యక్రమాలకు హాజరైన దయాకర్ రెడ్డి



**ఖమ్మం :** ఖమ్మం నియోజక వర్గ పరిధిలో శుక్రవారం జరిగిన పలు శుభకార్యక్రమాలకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఖమ్మం అర్బన్ బల్లేపల్లిలో మద్దిన్ని జీవన్ కుమార్ నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. అభినందనలు తెలిపి పట్టు వస్త్రా లను కానుకగా అందించారు. రఘునాథ పాలెం మండలం పుఠానితండాలో జరిగిన బానోత్ శంకర్ నాయక్ కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు.నూతన వధూవరులకు పట్టు వస్త్రాలను కానుకగా అందించి, నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని దీవించారు.



## శేరిపురం గ్రామంలోని గుడుంబా స్థావరాలపై దాడి



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:**శుక్రవారం గార్ల మండలంలో శేరిపురం గ్రామంలోని గుడుంబా స్థావరాలపై గార్ల బయ్యారం సిఐ భూక్య రవి కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించినట్లు గార్ల ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ తెలిపారు, ఈ దాడుల్లో 30 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశామని గ్రామంలో అక్రమంగా నాటుసారా తయారు చేస్తున్న సక్కి, కాలు, భద్రాజి అనే ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేశామని తెలిపారు, ఈ సందర్భంగా సీఐ రవికుమార్ ఎస్ఐ జీనత్ కుమార్‌లు మాట్లాడుతూ గ్రామంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన, నాటు సారా తయారుచేసిన, విక్రయించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాస్ మంగీలాల్ సుధాకర్ బద్రు రాము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

## రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచిన టెట్ ఎగ్జామ్ ఫీజులను వెంటనే తగ్గించాలి: పిడిఎస్‌యు




**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచిన పరీక్ష ఫీజులను వెంటనే తగ్గించాలని శుక్రవారం గార్ల మండల కేంద్రంలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పిడిఎస్ యు మండల కార్యదర్శి ఎం.మహేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మహేష్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా కొన్ని లక్షల మంది నిరుద్యోగ టీచర్ ఎలిజిబెలిటీ టెస్ట్ (టెట్), డిఎస్సి అభ్యర్థులు ఉన్నారు. గతంలో టెట్ పరీక్షలకు సంబంధించి పేపర్-1 కి ఫీజు రూ. 200,పేపర్-2 కి రూ. 200 మొత్తం కలిపి 400 రూపాయలు మాత్రమే ఉండేవని కానీ ఈసారి రాష్ట్ర ప్రభుత్వం ఆ ఫీజులను రెండు పేపర్ లకి కలిపి 1600 రూపాయలు భారీగా పెంచారు. ఇది టెట్ అభ్యర్థులకు చాలా బాధాకరమైన విషయం. దీని వలన రాష్ట్రంలోని అభ్యర్థులకు ఆర్థికంగా భారీగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ముఖ్యంగా పేద, మధ్య తరగతి అభ్యర్థులు ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని కాబట్టి తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద , బడుగు బలహీన వర్గాల అభ్యర్థులు ఆర్థికంగా నష్టం జరగకుండా భారీగా పెంచిన టెట్ పరీక్ష ఫీజులను వెంటనే తగ్గించి ఆ అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని లేని యెడల అభ్యర్థులను కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని, దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు పవన్, సతీష్, సతీష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గుడ్ ఫ్రైడే వేడుకలు





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ : ఫాదర్ ఆంటోనీ, ఫాదర్ మనోహర్‌ల ఆధ్వర్యంలో కైకొండాయి గూడెం సంఘస్తులు ఏసుప్రభును ఆనాడు కల్వరి కొండకు సిల్వ వేయించుకుంటూ తీసుకెళ్లిన విధంగా మీరు సిల్వ శ్రమలను గుర్తుచుకుంటూ ఏసుప్రభుని వేషధారణలో రోడ్డు వెంట నడుచుకుంటూ కైకొండాయిగూడెం స్టేజి నుండి సి ఎస్ ఐ చర్చి వద్దనుండి బల్లేపల్లి ఆరోగ్య మాత చర్చి వరకు క్రమ పద్దతిలో వచ్చినారు. ఈ కార్యక్రమంలో పసలపూడి రమేష్, కొమరవల్లి జోసెఫ్, జి.చిరంజీవి, జి .బాలేశౌర్య, జి .కృష్ణారావు , లేలేశ్వర్రావు, సురేష్ మరియు విచారణ పరిధిలోనే బల్లపల్లి, పాండురంగాపురం, ఖనాపురం, కైకొండాయిగూడెం సంఘస్తులు పాల్గొన్నారు.

**చింతకాని మండలంలో...** ఖమ్మం జిల్లా చింతకాని మండలం రామకృష్ణాపురం ఆర్ సీ ఎం చర్చి విచారణ పరిధిలో శుక్రవారం రెవరెండ్ ఫాదర్ పసల సంపత్ కుమార్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని రామకృష్ణాపురం విచారణ పరిధిలోని అనంతసాగర్, బొప్పారం, గాంధీ నగర్ కాలనీ, రామకృష్ణాపురం, తదితర గ్రామాలలో యేసు క్రీస్తు సిలువ మార్గం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విచారణ వ్యాప్తంగా క్రైస్తవ సోదరులు, వివిధ గ్రామాల ప్రజలు తరలివచ్చారు.

**గార్లలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు...**

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీ ఆర్.సి.యం చర్చ్ ఫాదర్ లు దిలీప్ కుమార్, కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు జరిగాయి, ఇందిరానగర్ కాలనీలోని ఆర్ సి యం చర్చ్ నుండి ఏసుక్రీస్తు వేషధారణలో జాన్ పీటర్ (మెంటమ్ రమేష్) ఆర్.సి.యం చర్చ్ క్రైస్తవ మహిళలు పురుషులు అధిక సంఖ్యలో పాల్గొనగా గార్ల పట్టణంలోని వీధులలో సిలువను మోస్తూ నెహ్రూ సెంటర్ మీదుగా పట్టణంలోని అన్ని వీధులలో తిరిగారు. ఈ సందర్భంగా ఫాదర్ లు దిలీప్ కుమార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులందరు దీనిని శుభకార్యముల కాకుండా యేసుక్రీస్తు సంతాప దినంగా



జరుపుకుంటామని, యేసుక్రీస్తు ప్రభువు కి సిలువ వేయబడిన మూడు రోజుల తర్వాత పునరుద్ధానాన్ని ఆదివారం రోజున ఈస్టర్ పండుగ జరుపుకుంటామని క్రైస్తవులంత అత్యంత ప్రత్యేక రోజుగా జరుపుకుంటామని ఈ రోజున ఏసుక్రీస్తు చెడును తొలగించడానికి తన జీవితాన్ని త్యాగం చేశారని అందుకే ఈ రోజున అందరం ఉపవాసం ఉంటూ ఉపవాస దీక్షలు కూడా చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్.సి.యం సంఘస్తులు బాలస్వామి, దాసు, రమేష్, శ్రీను, అనిల్, శ్రావణ్, సచిన్, నవనీత్ బాలకృష్ణ, కీర్తన, సరస్వతి సరిత నిర్మల, జమున, మంజుల నగరం, పిన్ని రెడ్డిగూడెం, బుద్ధారం, పొన్నెకల్ గార్ల పట్టణంలోని క్రైస్తవులు అందరూ పాల్గొన్నారు...

**మధిరలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు**

**శిలువ మార్గాన్ని ప్రారంభించిన రెవరెండ్ ఫా.శాంతి కుమార్**



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** అద్భుత బాల యేసు దేవాలయం మధిర లో గుడ్ ఫ్రైడే సందర్భంగా బహిరంగ సిలువ మార్గం రెవరెండ్ ఫాదర్ ఏ. శాంతి కుమార్ శుక్రవారం సిలువ మార్గాన్ని ప్రార్థన చేసి ప్రారంభించారు. మధిర పట్టణ కతోలికలు బహిరంగ సిలువ మార్గమును నిర్వహించారు. ఏసు ప్రభువు పాపుల కొరకే ప్రాణం ఇచ్చినని, పాప క్షమాపణ దొరుకుతుందని, క్రైస్తవులు దయా, కరుణ జాలి, క్షమాగుణం, తోటి వారి పట్ల ప్రేమను కలిగి ఉండాలని ఉద్భాటించారు. ఈ సిలువ మార్గంలో ఆర్సీఎం చర్చి మధిర నుండి ప్రారంభమై 14 స్థలములు – మధిర టూ టౌన్ నుండి మొదలుకొని పెట్రోల్ బంకు రాజీవ్ నగర్ మీదుగా సిలువ మార్గం కొనసాగింది. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ తుడుం విజయ్. ఖమ్మం పీఠాధిపతుల సెక్రటరీ, శాంతి సందేశాన్ని ఇచ్చారు సిలువ త్యాగానికి గుర్తని చెప్పారు. మధిర పట్టణ కతోలికులు, కన్య స్త్రీలు, సంఘ పెద్దలు విశ్వాసులు సిలువని వెంబడించి వారి విశ్వాసాన్ని ప్రకటించారు.

## మధిరలో ఘనంగా జరిగిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** హరిజన, గిరిజన, బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల పేదరికాన్ని పారదోలి పేదల సంక్షేమమే ధ్యేయంగా, స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు 1982 మార్చి 29వ తేదీన తెలుగుదేశం పార్టీని స్థాపించారని, తెలంగాణ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఖమ్మం పార్లమెంటరీ టీడీపీ కమిటీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఉద్ఘాటించారు. తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుక, మధిర పట్టణ టీడీపీ అధ్యక్షుడు, ఖమ్మం పార్లమెంటరీ టీడీపీ కమిటీ ఉపాధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన మధిర నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రామనాథం మాట్లాడుతూ, బ్రిటిష్ కాలంనాటి ఫ్యూడల్ వ్యవస్థకు చిహ్నంగా మారిన పటేల్ పట్వారీ వ్యవస్థ సమూ



లంగా రద్దు, (కూడు, గుడ్డ, నీడ) రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు పక్కా గృహాలు వంటి పథకాలు అమలు జరిపి ప్రజల గుండెల్లో నందమూరి తారక రామారావు గారు చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు, ఐటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్, మండల పార్టీ అధ్యక్షులు మల్లాది హను మంతరావు, మార్నీడి పుల్లారావు, టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి మేడేపల్లి రాణి మాట్లాడారు. సీనియర్ టీడీపీ నాయకులు గద్దల ప్రకాశరావు, గట్టిగుండ్ల జయరాజు,జంగాల గురువులు, పోతినేని వరమ్మ, పాశం రామనాథం, చుట్టు వెంకటేశ్వర్లు, కోనేరు రాణి, రావూరి రంగయ్య, యడవల్లి నాగభూషణం, చిటారు మునలి, చిరవంగి ఆశీర్వాదం,చెన్నం స్వామి, నాగులంచ శ్రీనివాసరావు, వాసిరెడ్డి ఈశ్వర్, వెంకటస్వామి, మేడేపల్లి రాణి, గండేపల్లి నరసింహారావు, వినుకొండ కృష్ణమూర్తి, మన్నేపల్లి రత్నకుమారి, కొత్తమాసు రామారావు, మైనేడి జగన్మోహనరావు, షేక్ ఖలీమ్, బి.రాయప్పలను డాక్టర్ వాసిరెడ్డి రామనాథం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ మున్సిపాలిటీ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మేడా వెంకటేశ్వరావు, తెలుగుయువత రాష్ట్ర ప్రచార కార్యదర్శి యలమంచిలి శివ, వాసిరెడ్డి ఉపేంద్ర, దేవభక్తుని వెంకట్, గద్దం మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన డా.కోట రాంబాబు

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** బోనకల్ మండలం రావినూతల గ్రామంలో భూక్యా నాగేష్, అనూషల వివాహ రిసెప్షన్ వేడుకకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై నూతన వధూవరు



లను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మాజీ సర్పంచ్ భూక్యా సైదా నాయక్, ఎలియేలు, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో మతోన్మాదానికి చోటు లేదు

- జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి
- సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్

88

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** జిల్లాలో రాజకీయాలు కలుషితమయ్యాయని, జిల్లాలోని ప్రజాస్వామ్యవాదులు జాగ్రత్తగా వుండాల్సిన అవసరం వుంది అని సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అన్నారు. ఖమ్మంలో మతోన్మాదానికి చోటు లేదని తెలిపారు. జిల్లాలో కులమత తారతమ్యాలు లేకుండా జీవించే వాతావరణాన్ని కమ్యూనిస్టులు కల్పించారన్నారు. అటువంటి వాతావరణాన్ని విచ్ఛిన్నం చేసే చర్యలకు బీజేపీ దిగుతోందన్నారు. జిల్లా ప్రజా సమస్యలపై ప్రతి సందర్భంలోనూ కమ్యూనిస్టులు, లౌకిక పార్టీలు జిల్లా జిల్లా ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేశాయని గుర్తు చేశారు. మతోన్మాద రాజకీయాలు జిల్లాలోకి రాకుండా చూడాల్సిన బాధ్యత లౌకిక, ప్రజాస్వామ్యవాదులపై వుంది అని తెలిపారు. మతోన్మాద శక్తులకు జిల్లా ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. తాగునీటి




ఎద్దడి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. స్థానిక సుందరయ్య భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడారు. జిల్లాలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. గ్రామాలు, నగరాల్లో నాలుగైదు రోజులకు ఒకసారి నీరు ఇస్తున్నారని తెలిపారు. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేని కారణంగానే తాగునీటి సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. సాగర్ ఆయకట్టులో పొలాలు ఎండిపోతున్నాయని, ట్రాక్టర్లతో నీటి తడులు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కొన్ని ప్రాంతాలను మాత్రమే అభివృద్ధి చేస్తే.. మిగతా ప్రాంతాల నుంచి వ్యతిరేకత వస్తుందని హెచ్చరించారు. గత పాలకులు ఇదే తరహా పాలన చేయడం వల్లనే ప్రజలు దానిని తిరస్కరించాలని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై . విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ అయ్యర్‌కు భద్రాచలంలో ఘన స్వాగతం

**భద్రాచలం, కెరటం న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ అయ్యర్, కమిషనర్ హనుమంతరావు భద్రాచలం పర్యటనకు విచ్చేశారు. శుక్రవారం నాడు భద్రాచలం పర్యటనకు వచ్చిన దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు కమిషనర్ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రతీక్ జైన్, దేవస్థానం ఈవో రమాదేవి భద్రాచలంలోని బ్రిడ్జి పాయింట్ వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఈవో రమాదేవి మరియు అర్చక స్వాములు సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చిన వీరికి ఘన స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠం వద్ద మరియు గర్భగుడిలో



ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీ తాయారమ్మ వారిని శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు అనంతరం అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలియజేసి పట్టు వస్త్రాలు మరియు తీర్థప్రసాదాలు అందించారు. అంతకుముందు బ్రిడ్జి పాయింట్ పక్కన భక్తుల సౌకర్యార్థం నిర్మాణం చేపట్టే టూరిజంకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించి భక్తులకు సరిపడేలా వసతి సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించే విధంగా నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం జరిగే మిథిలా స్టేడియంను సందర్శించారు. స్వామివారి కళ్యాణం తిలకించే వివిపి లకు భక్తులకు కలగజేసే ఏర్పాట్ల గురించి దేవస్థానం ఈవో రమాదేవిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం దేవస్థానంలోని లడ్డూల తయారీ కేంద్రం మరియు దేవస్థానం ప్రాంగణంలోని పరిసరాలను పరిశీలించి భక్తులకు అనుకూలంగా దర్శనం చేసుకునేలా రోప్ మరియు మ్యాటును ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సులోచన, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పందిళ్ళపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం

**కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి గ్రామం లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డుపై ఆగి ఉన్న టిప్పర్ ని ఢీకొన్న ప్యాసింజర్ ఆటో. జగన్నాధపురంకి చెందిన తోట గోపి అనే వ్యక్తికి సీరియస్. మరియు పందిళ్ళపల్లికి చెందిన ఈర్ల మహేష్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఆటోలో నలుగురు ప్రయాణిస్తున్నట్లు సమాచారం. పందిళ్ళపల్లి వీరేంద్ర వెల్డింగ్ షాప్ వద్ద ఆగి ఉన్న టిప్పర్‌ని అతివేగంగా టిప్పర్ వెనక భాగాన్ని బలంగా ఢీకొనడంతో ఆటో తోలుతు న్నటువంటి గోపికి ముఖం నుజ్జు నుజ్జు అయ్యి గుర్తుపట్టలేని స్థితి నెలకొంది. వెనక కూర్చున్న మరో ముగ్గురిలో ఒకరికి తీవ్ర గాయాల య్యాయి మరో ఇద్దరు క్షేమంగా బయటపడ్డారు. ఈ యాక్సి డెంట్‌కి గల కారణం ఆటో నడిపే వ్యక్తి మద్యం మత్తులో ఉన్నట్లు తెలు



స్తుంది. క్షతగాత్రులను 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. సమాచారం అందుకున్న చింతకాని ఎస్ఐ నాగుల్ మీరా, కానిస్టేబుల్ వెంకట్, శ్రీనివాసరావు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించి క్షతగాత్రులను దగ్గరుండి 108 వాహనం ద్వారా ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించడం జరిగింది. ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారిపై ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా యాక్సిడెంట్ అయిన వాహనాలని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సంఘటనపై చింతకాని ఎస్ఐ నాగుల మీరా కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

## నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలపై చీటింగ్ కేసులు నమోదు : డీఎస్పీ రెహమాన్

**కొత్తగూడెం, కెరటం న్యూస్ ప్రతినిధి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రమైన కొత్త గూడెంలో నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలను సీజ్ చేసి అట్టి వాహనదారులపై చీటింగ్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని శుక్రవారం కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ ఒక ప్రకటనను విడుదల చేశారు. కొత్తగూడెం వన్టౌన్,టూటౌన్ మరియు ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ఈ రోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్



స్టేషన్ పరిధిలో పట్టుబడిన ఇద్దరిపై, కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడిన ముగ్గురిపై చీటింగ్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లకు పాల్పడే నేరస్తులు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను ఉపయోగిస్తున్నారని,అట్టి నేరాల నియంత్రణ, చేధన కొరకు ఈ విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు.కొత్తగూడెం పట్టణ, పరిసర ప్రాంతాలలో నెంబర్ ప్లేట్లు లేకుండా గానీ,నెంబర్ ప్లేట్లు టాంపర్ చేసి గానీ ఎవరైనా పట్టుబడితే వారిపై చీటింగ్ కేసులను నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.నేరాల నియంత్రణకు పోలీసు వారు చేపడుతున్న చర్యలకు ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం వన్టౌన్ సిఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్,ట్రాఫిక్ ఎస్సైలు నరేష్, మదార్, సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం మున్సిపాలిటీ,14వ డివిజన్ శ్రీ సత్య సాయి నగర్‌లో ఖమ్మం నూతన పార్లమెంటరీ మరియు ఎన్నికల కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్సీ తమిళనాడు రాష్ట్రాల సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డితో కలిసి ప్రారంభించిన ఖమ్మం పార్లమెంట్ భారతీయ జనత పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్ల సత్యనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్, దొంగల సత్యనారాయణ, దుద్దుకూరి, వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షురాలు మంద



సరస్వతి,గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డ అరుణ,సున్న రవి, చావా కిరణ్, రేజన్ ఏలూరు నాగేశ్వరరావు, విజయరాజు, సుదర్శన్ గౌడ్, శ్యామ్ రాథోడ్, సున్న రవి, దార్ల శంకర్, అల్లిక అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి



**నేలకొండపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి:** మహిళలపై జరుగుతున్న దాడులు, హింస, హత్యలు, అత్యాచారాలను అరికట్టాలని ఐద్వా మండల కార్యదర్శి బెల్లం లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో ఐద్వ మండల కమిటీ సమావేశం భూక్య జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం కులాల మధ్య, మతాల మధ్య ఘర్షణలు పెడుతూ ఓట్ల రాజకీయం చేస్తుందని విమర్శించారు. మహిళల పోరాట ఫలితంగా సాధించుకున్న అనేక హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని మండిపడ్డారు. ఈ సమావేశంలో ఐద్వా నాయకురాలు ఎడవల్లి సైదమ్మ, మున్నంగి లక్ష్మి, శ్యామలేటి పద్మ, నామవరపు అలివేలు, పుణ్యవతి, శ్యామలేటి వీరమని, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, నందమూరి తారక రామారావు 1982 మార్చి 29న స్థాపించి నేటికి 42 సంవత్సరాల



గడిచిన సందర్భంగా శుక్రవారం ఆవిర్భావ దినోత్సవం ఖమ్మం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కేతినేని హరిష్ చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. సినీ రంగంలో దేవుళ్ళ పాత్రలలో లీనమై చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్ గారికి వెంటనే కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదు వెంటనే ప్రకటించాలని, గత రెండు నెలలుగా ఖమ్మం జిల్లా కార్యాలయంలో సంతకాల సేకరణ పోస్ట్ కార్డు ఉద్యమం విజయవంతం జరిగింది, అనంతరం కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పారుపల్లి సురేష్, ఆర్ఎం వరలక్ష్మి, (ఎం పి పి ఎస్కూర్) ప్యారిస్ వెంకన్న ,మండపల్లి రజిని, పోటు సరస్వతి, మంద వెంకటనారా యణ, కూచిపూడి జై, కన్నేటి పృథ్వీ, మందపల్లి కోటేశ్వరరావు చింతనిప్పు నాగేశ్వరరావు, నల్లమల రంజిత్, నల్లమల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం



**నేలకొండపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం స్థానిక పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను తెలుగుదేశం పార్టీ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, కార్యదర్శి నలమాస్ మల్లయ్య, పావులూరి వెంకటేశ్వరరావు, అక్కినేని నాగేశ్వరరావు, గోగినేని వెంకట సీతారాం బాబు, వీసం శ్రీనివాసరావు, సూరపనేని రామకృష్ణ, నూకా హనుమంతరావు, మద్దినేని మహేష్, తాటికొండ నాగేశ్వరావు, మల్లంపాటి అప్పారావు, కోలేటి మస్తాను తదితరులు పాల్గొన్నారు.


# అబార్షన్ సరికొత్త దందా





## ఖమ్మంలో సుగుణ హాస్పిటల్ సీజ్

## ఖమ్మంలో బరితెగించిన అక్రమార్కులు



గురువారం రాత్రి సుగుణ హాస్పిటల్‌లో తనిఖీలు చేస్తున్న జిల్లా డీఎంహెచ్ఓ డా. మాలతి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. సైదులు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రాణాలు నిలబెట్టాల్సిన వైద్యులే నిలువునా ప్రాణాలు తీస్తున్న ఉదంతాలు ఖమ్మం కేంద్రంగా నివ్వెరపోయేలా చేస్తునాయి. మానవత్వం మంటగలిసేలా కొందరు వైద్యులు డబ్బులకోసం చేస్తున్న వికృత వైద్యం సాటి వైద్యులను సిగ్గుపడేలా చేస్తున్నాయి. కేవలం మూడు రోజుల్లోనే నాలుగు హాస్పిటళ్లు సీజ్ అయ్యాయంటే కొందరు ప్రయివేటు వైద్యులు చేస్తున్న వైద్యం దందా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. 'నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు' అన్నట్టుగా జరుగుతున్న ఈ దుర్మార్గుల వల్ల ఖమ్మంలో విలువలతో కూడిన వైద్యం చేస్తున్న వైద్యులను మానసికంగా కుంగదీస్తోందన్న చర్చ జరుగుతోంది. మరీ బాధాకరమైన విషయం ఏమంటే సంతాన సాఫల్య కేంద్రం అంటూ బోర్డులు పెట్టి సంతానాన్ని చిదిమేస్తున్న వైనం వైద్య లోకాన్ని యావత్ సమాజం ముందు సిగ్గుపడేలా చేస్తోంది. మరి ఇంతలా పెచ్చుమీరి పోయిన ఈ తంతును జిల్లా వైద్య అరోగ్యశాఖ అధికారులు ఇంతవరకూ ఎందుకు గుర్తించలేక పోతున్నారనే విషయంపై సర్వత్రా విమర్శలు, అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. శుక్రవారం కెరటం న్యూస్ పత్రికలో ప్రచురించిన 'ఖమ్మం కేంద్రంగా కాసుపత్రులు' అనే కథనం ప్రయివేటు, ప్రభుత్వ వైద్య రంగంలో సంచలనం కలిగించింది. ఈ కథనానికి జిల్లాలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డా.కంభంపాటి నారాయణ రావు, డా.కే.జగదీష్‌బాబు, జిల్లా ప్రసూతి వైద్యుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డా. మువ్వా లక్ష్మీ రాజేశ్వరి, డా. రెహనా బేగం స్పందించారు. ఈ మేరకు వారు ఓ ప్రకటన విడుదల చేశారు. అబార్షన్లకు పాల్పడే హాస్పిటళ్ల రద్దుకు కూడా సిఫారసు చేసేందుకు వెనుకాడబోమని అన్నారు. చట్ట ప్రకారం ఆయా హాస్పిటళ్లపై చర్యలు ఉంటాయని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇలాంటి ఘటనలు సహించబోమన్నారు.

### అబార్షన్లు చేస్తూ రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన సుగుణ హాస్పిటల్

ఖమ్మంలో అబార్షన్లు నిర్వహించే హాస్పిటళ్ల సంఖ్య రోజురోజుకూ వెలుగులోకి వస్తున్నాయి. అబార్షన్ల వ్యాపారమే ధ్యేయంగా పలువురు ఖమ్మం కేంద్రంగా ఈ అమానవీయ దందాకు తెరలేపినట్టు విస్తుగొలిపే వాస్తవాలు వెలుగుచూస్తున్నాయి. పేరుకు సంతాన సాఫల్య కేంద్రం అంటూ ఊదరగొట్టే హోర్డింగులు పెట్టి మరీ చట్ట విరుద్ధమైన చర్యలకు నిస్సిగ్గుగా తెగబడుతున్నారు. అది ఎంతలా అంటే ఒక్కో హాస్పిటల్‌లో రోజుకు కనీసం ఐదుగురికి అబార్షన్లు చేస్తున్నట్టు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు గుర్తించడం విస్తుగొలుపుతోంది. రెండు రోజుల కిందట మూడు హాస్పిటళ్లను సీజ్ చేసిన డీఎంహెచ్ఓ డా.మాలతి, డిప్యూటీ డీఎంహెచ్ డా.సైదులు తాజాగా గురువారం రాత్రి విశ్వసనీయంగా అందిన సమాచారం మేరకు ఖమ్మం నడిబొడ్డున చర్చి కాంపౌండ్ సమీపంలోని సుగుణ హాస్పిటల్‌పై దాడిచేసి ఇద్దరు నెలలు నిండని గర్భిణులకు అబార్షన్లు చేసే క్రమంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అప్పటికే ఆ ఇద్దరు మహిళలకు ఇంజక్షన్లు ఇచ్చి అబార్షన్‌కు సిద్ధం చేసి ఉంచిన సమయంలో పోలీసు శాఖ, వైద్యారోగ్య శాఖ దాడులు చేసి పట్టుకున్నారు. అనంతరం సీజ్ చేశారు. సభ్యసమాజం సిగ్గుపడేలా ఉన్న ఘటనలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

### మూడు రోజుల్లో నాలుగు హాస్పిటళ్లు సీజ్..

కేవలం మూడు రోజుల్లో నాలుగు హాస్పిటళ్లు సీజ్ కావడం బట్టి జిల్లా కేంద్రంలో ఎలాంటి వైద్యం నిర్వహిస్తున్నారో గుర్తించవచ్చు. కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా ఎలాంటి భయం లేకుండా, చట్ట విరుద్ధంగా అమానవీయ చర్యలకు పాల్పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. డీఎంహెచ్ఓ డా.మాలతి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. బోనకల్ క్రాస్ రోడ్డు చర్చి కాంపౌండ్ కు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలో ఉన్న సుగుణ హాస్పిటల్ లో గురువారం ఇద్దరు నెలలు నిండని మహిళలకు ఆబార్షన్ చేస్తుండగా జిల్లా అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ యువరాజ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.మాలతి, ట్రైనీ ఐపీఎస్ అధికారిణి మౌనిక సంయుక్త ఆధ్వర్యంలో సమాచారం మేరకు రెడ్‌హ్యాండెడ్ గా హాస్పిటల్ నిర్వాహకులను పట్టుకున్నారు. హాస్పిటల్ నిర్వాహకులు ఇద్దరు మహిళలకు ఆబార్షన్ చేసేం దుకు ఇంజక్షన్ చేసి రెడీ గా



ఉంచినట్లు డా. మాలతి తెలిపారు. ఈ ఇద్దరు మహిళలు ఇతర ప్రాంతానికి చెందినవారేనని చెప్పారు. వీరికి 18 వారాలు, రెండునెలలు నిండనివారే. హాస్పిటల్ నిర్వాహకుల వద్ద నెలలు నిండని 50 మంది మహిళల కేసు షీట్లు లభించాయని తెలిపారు. ఆబార్షన్ చేయించుకోవడానికి వచ్చిన వారి వివరాలను ఐపి, ఓపి లో నమోదు చేయలేదన్నారు. ప్రతి కేసు షీట్ కు కోడ్ వేసిలు ఉన్నాయని అన్నారు. నిర్వహకులు కోడ్ ఏంటని అడిగితే సమాధానం చెప్పడం లేదన్నారు. ఆబార్షన్ కు వచ్చిన మహిళలు వాంతులు, కడుపు నొప్పితో అడ్మిట్ అయినట్లు చూపెడు తున్నారని ఆమె తెలిపారు. మహిళలను కోదాడ, కరీంనగర్, మహబూబాద్, కోరివి, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు చెందినవారిగా గుర్తించించినట్లు చెప్పారు. స్కానింగ్ మిషన్ ను,రికార్డ్స్, కంప్యూటర్లను, హాస్పిటల్ను సీజ్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆబార్షన్కు సిద్ధం చేసిన ఇరువురి మహిళలను జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించినట్లు ఆమె చెప్పారు. హాస్పిటల్ లో డాక్టర్ కు ఎంబీబీఎస్ అర్హత మాత్రమే ఉందన్నారు. డ్రగ్ శాఖ ఏడి ప్రసాద్ ఫార్మాసిని సీజ్ చేశారు. ఈ తనిఖీలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సైదులు, వన్ టౌన్ పోలీసులు పాల్గొన్నారు.

### ఒక్కో సెంటర్‌లో యాభైకి పైగా అబార్షన్లు..

ఖమ్మం కేంద్రంగా సాగుతున్న అబార్షన్ల దందాను పరిశీలిస్తే ఖమ్మం చుట్టుపక్కల జిల్లాలకే కాక హైదరాబాద్ లాంటి నగరాల నుండి సైతం గర్భిణులను రప్పించుకుని బేరం మాట్లాడుకుని తమ వ్యాపారాన్ని మూడు పువ్వులూ, ఆరు కాయలుగా వర్ధిల్లేలా చక్క బెట్టుకుంటున్నారు. అవాంచిత గర్భం అని భావించిన వారికి ఈ హాస్పిటళ్లే దిక్సూచీలా మారుతున్నాయి. డీఎంహెచ్ఓ డా. మాలతి మీడియాతో మాట్లాడుతూ ఒక్కో సెంటర్‌లో కనీసం యాభైకి పైగా కేసులు ఉన్నట్టు తమ వద్ద సమాచారం ఉందని చెప్పడం బట్టి ఏ స్థాయిలో అబార్షన్లకు పాల్పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇంతకి తెగించిన ఈ వైద్యులు తమ అక్రమం బయటపడకుండా ఉండేందుకు గాను ప్రత్యేకంగా కేస్‌షీట్లు నిర్వహిస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ప్రత్యేకంగా స్కానింగ్ యంత్రాలు వాడుతూ ఆడ, మగ అనే విషయాలు కూడా తేటతెల్లం చేసినందుకు ప్రత్యేకంగా ఫీజులు దండుకుంటున్నారని అధికారులు గుర్తించారు. ఇంత అక్రమం జరుగుతున్నా అధికారులు ఇంత వరకూ గుర్తించక పోవడం బట్టి పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా ఈ అమానవీయ వ్యాపారాన్ని ఉక్కుపాదంతో అణచివేసి ఆయా హాస్పిటళ్ల గుర్తింపును రద్దుచేయాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇలాంటి ఆరోపణలు ఉన్న మరిన్ని ఆస్పత్రులపై నిఘా ఉంచి నిజాలను నిగ్గు తేల్చాలన్న డిమాండ్ పెరుగుతోంది.